# శృతిచేయని స్వైతులు

గట్టా వెంకటేశ్వర్లు

బస్సు ఆర్.టి.సి. కాంప్లెక్సు వదిలేసరికి ఆరున్నర అయింది. టిఫిన్ వగైరాలున్న బాస్కెట్ సీటుక్రింద సర్ది కిటికీ ప్రక్క కూర్చుంది సువర్ణ. త్వరగా రెండు దమ్ములు పీల్చి సిగరెట్‌ను కిటికీలోంచి విసిరి కూర్చున్నాడు పద్మం. హనుమంతవాక దాటి విశాలమైన రోడ్డు మీద పరుగు తీస్తోంది బస్సు.

''ఈ మధ్య ఏదోలా వున్నారు... ఎలా వుంది డాడీ జోధ్‌పూర్... వాతావరణం'' సువర్ణ రాత్రంతా ఆలోచించుకున్న ప్రశ్న అడిగింది.

''సమస్యలమ్మా. అవి లేని జీవితం లేదు. ఆ వూరు బాగానే వుంది'' అన్నాడు గట్టిగా గాలి పీల్చుకుంటూ.

''రిజైన్ చెయ్యండీ అంటే వినరు. ఈ వయస్సులో అంతదూరాన వుండి పని చేయడం మాటలా?'' అంది తేరిపారజూస్తూ.

నిజానికి ఆ మాట మనస్ఫూర్తిగా అందీ, లేక అమాయకంగా అన్నదీ అర్థం కాలేదు. నవ్వు వచ్చింది. రిజైన్ చేయవచ్చు ఉద్యోగానికి, కానీ సమస్యలు...

''నువ్వు పోషిస్తావామ్మా? ఈ హౌస్‌సర్జన్ అయేసరికి నీకు ఒక సంసారమంటూ ఏర్పడుతుంది. అప్పుడు నీ కుటుంబాన్ని గురించి నీవూ జాగ్రత్తపడాలి'' అన్నాడు చుట్టూ చూస్తూ. ఆ మాటకు ముఖం తిప్పుకుని కిటికీలోంచి వెలుపలకు చూస్తోంది. ఆ భావాలు తెలుసుకోవడం కష్టమైంది.

ఈ రోజు.. ఈ ప్రయాణం ఎంత ముఖ్యమో రేపు గుంటూరు వెళ్ళడం అంత ముఖ్యం. సంబంధం నిర్ణయమైనట్లే. ఇక అమ్మాయి ఇష్టం మీద ఆధారపడి వుంది. ఏదో స్టేజీలో ఆగి మళ్లీ బయల్దేరింది బస్సు. కిటికీలోంచి వెలుపల ప్రదేశాల్ని చూస్తోంది సువర్ణ. తెల్ల లంగా అదే రంగు ఓణీ ధరించింది. అదంటే ఆమెకి చాలా ఇష్టం. ఎర్రగా, బొద్దుగా అచ్చు తల్లి పోలిక. కాకపోతే ఆమె కొంచెం తెలుపు, సన్నం.

రెండుగంటల అనంతరం ఆ ప్రదేశాలకొచ్చింది బస్సు. పచ్చటి తోటలు, పరిచయమైన ప్రదేశాలు...

* * *

ఉద్యోగంలో చేరిన రోజులు—

సాయంకాలం ఆఫీసు వదిలేక ఊరు చివరివరకూ నడచి శీతారాముడుపేట మైలురాయి మీద కూర్చునేవాడు. ఆ ప్రక్క విశాలమైన అరటితోట, మిల్లు, నీళ్ళ పంపు. అన్నిటినీ మించి మున్నని నీలాచలం కొండ దిగుతున్న టెన్నిస్ బంతుల్లాంటి గొర్రెల మంద— ఆ సమయాల్లో ఎంతో ఆనందంగా వుండేది చూడ్డానికి.

ఇటు రోడ్డుమీద వచ్చే పోయే బస్సులు, సైకిళ్ళు, అవే వింతలు, వేడుకలు...చూడ్డానికి. తరచుగా ఆ వూళ్ళో నాటకాలు వేయడం అలవాటు—కానీ ఏదీ సరిగ్గా జరిగేది కాదు. సీను బాగా లేదనో...వేషం బాగా లేదనో తాగినవాళ్ళు గోల చేయడం, ప్రోగ్రాం సగంలో ఆగిపోవడం, తలనొప్పి వచ్చేది వాళ్ళ తత్వానికి. ఒక్కోసారి వర్షానికీ కోపం వచ్చేది.

అది అలా వుండగా ఆ రోజు అనుకోకుండా ఒక సైకిల్‌కు బ్రేకు పడింది. సైకిలు దిగి నడిపించుకుంటూ వచ్చేడు అతను. ''నమస్కారమండీ'' అన్నాడు. తనూ ప్రతినమస్కారం చేశాక ప్రక్కనే కూర్చున్నాడు. సన్నగా గిరజాల జుత్తు, ప్యాంటూ షర్టు, సంస్కారం వుట్టిపడుతున్న వదనం...

''సీనప్పగారు.. వినే వుంటారు... వాళ్ళ చిన్న అబ్బాయిని. బి.ఇడి. పూర్తి చేసి ఖాళీగా వున్నాను'' అన్నాడు ఆ మిల్లు వంక చూస్తూ. అతని చూపులు ఆ చేలమీదా, మిల్లు పరిసరాల్లో వున్నాయి. చుట్టూ చూసి తల తిప్పి ''మీరు కొత్తగా ఈ ఊరొచ్చారని తెలిసింది. ఏమీ వూసుపోదండీ'' అన్నాడు. తూచినట్లు మాట్లాడే తన తత్వానికి ఎక్కువగా మాట్లాడ్డం ఇష్టం లేకపోయినా అతని పద్ధతి, మాటతీరు, స్నేహ స్వభావానికి నాంది పలికింది.

అలా అయింది పరిచయం నందనతో—

వారంలో కనీసం రెండుసార్లయినా వాళ్ళింటికి వెళ్ళడం అలవాటయింది. మూడు లోగిళ్ళు... వాళ్ళ నాన్నగారు తయారుచేసిన మందులు ఆయన స్మృతి చిహ్నాలుగా ఒక మిద్దెలో పదిలపర్చి ఆ జ్ఞాపకాల మ్యూజియంలా చూస్తున్నారు దాన్ని. ఇద్దరు అన్నయ్యలూ ఉద్యోగాల్లో వున్నారు. ఇంట్లో ఇద్దరు అక్కయ్యలు, ఒక వదినా వున్నారు. వాళ్ళు వెలుపలకు వచ్చేవారు కారు.

ఆ మేడమీంచి వీధి చివర దన్నానపేట కొలను. అయ్యవార్లుంగారి దివాణం. వెన్నెల్లో హిందీ సినిమాల్లో సీనులా కన్పించేది. అవి చూస్తూ వూరు గురించీ, వూళ్ళో వాళ్ళగురించి నందన చెప్పే కబుర్లు వింటూ ఆ మేడమీదే పడుకునేవాడు.


* * *

ఆ రోజు బాగా గుర్తు—

ఆదివారం సాయంకాలం మూడు ప్రాంతంలో మిల్లు వద్ద గంటిచేను కలుపు తీస్తున్న ఆడవాళ్ళు. గట్టుమీద నడుముకు చేతులు పెట్టుకుని నిల్చున్న ఆ అమ్మాయి తామిద్దరినీ చూసి తడబాటుతో చేనులోకి దిగింది. నందన అక్కడే ఆగిపోయాడు. తను ముందుకు నడిచి సీతమ్మవారి పురిటి మంచం చేరేడు. ఎర్రని లోయ... పండిన శీతాఫలం అంచులా వున్న సీతమ్మవారి పురిటి మంచం చూస్తుంటే మనస్సు తెలీని అనుభూతి పొందింది. ఒక స్థలానికి ఏ పవిత్రతా లేక ప్రత్యేకత రాదని అప్పుడు అనిపించింది. ఆ లోయలో సీతాదేవి లవకుశులను ప్రసవించిన దివ్యస్థలం చూస్తూ తన్మయం పొందాడు.

అంతవరకూ వెనక నందన జాడే లేదు. నిదానంగా పరికించి చూసేక వళ్ళు జలదరించింది. ఒక రాయి చాటున ఇందాకటి అమ్మాయి, అతనూ సగం కన్పిస్తున్నారు. చేనులో ఆడవాళ్ళు అదేమీ పట్టించుకోనట్లు పని చేస్తున్నారు.

''ఆమె... శిరోమణి అక్కడే కన్పించింది. తనూ ఊహించని పరిణామం. ఆమెకు దగ్గరవుతానని అనుకోలేదు. ఎలాగో చేరువై, కలిశాం. ఈ విషయం వాళ్ళ తల్లితండ్రులకు తెలుసు. తెలిసీ వూరుకోలేదు. విస్మరిస్తే ఆమె గతిస్తుంది. ఫలితం బ్రతుకంతా బాధపడాల్సి వుంటుంది. అలా నచ్చచెప్పారు. ఎందుకంటే



కులం తక్కువ కాబట్టి. మా ఇంట్లో మాత్రం పెద్ద రభస జరిగింది. సాక్షాత్తూ రామానుజుల వారి పీఠాన్ని పెకిలించినంత బాధపడ్డారు. అయినా పద్మం... శిరోమణి నాలో ఐక్యమైంది. ఎడబాటు అంటూ సంభవిస్తే అది ఇద్దరికీ సమాప్తి అవుతుంది."

నందన మాటలు ఇవి.

కథ చాలా దూరం నడిచింది. ఆ తర్వాత పొలం గట్టున శిరోమణి పలుకరించేది. ఎర్ర ఓణీ.. తెల్ల సిల్కులంగా.. చిన్న కుచ్చు వేళ్ళాడదీసిన పొన్నకాయ జడ. చేతిలో గంటె క్రర. పొలం గట్టుమీద పొద్దు తిరుగుడు పువ్వులా తిరిగే శిరోమణిని చూస్తుంటే నందన ఓ విధంగా అదృష్టవంతుడే అనిపించింది.

"మీ గురించి చెప్పలేదు" అడిగింది నందన ప్రక్కనే కూర్చుని తనని.

"దేని గురించి" తలెత్తి చూశాడు.

"ఇలాంటి వ్యవహారం" నందనని చూపుతూ అంది. ఆ మాటకు అతనూ తలెత్తి చూశాడు ఏదో చెప్పమన్నట్లు.

"ఇంకా ఏమీ లేదు" అన్నాడు.


"ఎందుకనీ? అవకాశం లేకనా, భయమా?" సూటిగా అడిగింది.

వాళ్ళు ఒకరికొకరు పరిచయమై ప్రేమికులైనారు కాబట్టి తనకూ ఒక పరిచయం అవసరం అనేమో.

"అదృష్టం" అనేసి వూరుకున్నాడు.

ఎండాకాలం..సాయం సమయాల్లో ఇద్దరూ నీలాచలంపై నిర్భయంగా తిరిగేవారు. ఆనాడు ఆ పరిసరాల్లో విహరించిన శ్రీరాముడు సీతకు వెంట సపర్యకుడుగా వున్న లక్ష్మణుడిలా తనూ వాళ్ళని అనుసరించేవాడు.

సన్నగా వున్న లోయలోంచి పాకుతూ వెళ్ళి చిన్న కొండ గుహ చేరేక అక్కడ ఒక పెడలాంటి కొండకు తల, పిరుదుల అచ్చులు వున్న గుర్తులు... భీముడి [illegible]




లకు విశ్రమించడానికి సరైన తావు లేనందున సమీపంలో వున్న కొండపెడని మోసుకుని వచ్చి ఆ కొండపై పెట్టి ఒక కుటీరంగా భీముడు నిర్మించాడని, అతని తల, పిరుదులు గుర్తులు వున్న కారణంచేత 'భీముడుకొలను' అన్నారు. యాత్రికులు ఆ గుర్తులకు తల, పిరుదులు ఆనించి వెళ్ళడం. కొండవాళ్ళు దక్షిణలు అడగడం... అంతా అదొక లోకం.

ఆ ప్రక్క కోదండరామస్వామి ఆలయానికి దూరంగా వున్న మామిడితోటకు శిరోమణిని నడిపించు కెళ్ళేవాడు నందన—

అప్పుడు—

తను ఒంటరిగా... ఏకాంతంగా గడిపేవాడు. ఆలయం వెనుక సీతమ్మవారు స్నానం చేసిన కొలను... అందులో తిరిగే సీతాదేవి కుంకుమభరిణ.. మొసలి కొలను.. మత్స్య కొలను.. కూర్మకొలనుల్లో త్రివర్ణ జలం. అందులో విరిసిన ఎర్ర...వల్ల...తెల్లని కలువ పువ్వులు.. అందమైన ఆ పువ్వులను తుంచి కోదండ రామస్వామి ఆలయానికి వెళ్ళి పూజారి రంగాచారికి ఇచ్చేవాడు. అతను ఆ పువ్వులను విగ్రహాలకు అలంక రించే తీరూ... అభిషేకం చేసే తీరూ మాస్తూ తన్మయంతో మైమరచేవాడు. ఆచారిగారు ప్రసాదం చేసి ఆరగింపు పెట్టి "బాల భోగం పద్మం. ఈ నిర్మానుష్య ప్రదేశంలో నాకు నువ్వూ నీకు నేనూ. మనిద్దరికీ ఈ దేవుడు తోడు. నీవు పూర్వజన్మలో వైఖానసుల వారసుడవై వుండాలి. లేవిదే నీవెవరూ.. ఈ స్వామి ఎవరూ.." అంటూ ఆకులో ప్రసాదం పెట్టి ఇచ్చేవాడు.

ఆదివారం వచ్చే సరి. శిరోమణి కేరేజి తెచ్చేది. పదకొండు వరకూ ఘనికొండ, ఆ పరిసరాలు తిరగడం.. బొద్దులు నిర్మించిన ఇటుక ఇళ్ళు ఆ కొండ మధ్య పరస్పు చుట్టూ ఏదో ఇంగ్లీషు సినిమాలో పిరమిడ్లు.. వున్నట్లు.. ఆ ఇళ్ళు తిరిగేప్పుడు ఆటవికులు దారి మాపేవారు.. బొద్దులు తిరిగిన ప్రదేశాలు, వారు వాడిన నిత్యావసర వస్తువులు, కొయ్య పరికరాలు ఎంతో వింతగా వుండేవి.

ఆ రోజు ముందు రాత్రి జరిగిన తగాదా చెప్పింది శిరోమణి. ఇంట్లో వాళ్ళు ఒప్పుకోవడం లేదని, గాలికి తిరుగుతోందని, ఊళ్ళో తలెత్తుకోలేకపోతున్నారని... ఇల్లు కదలొద్దని అన్నారని... అయినా తనే స్వయంగా వంట చేసి కేరేజి తెచ్చేనని చెప్పింది.

"పోనీ! ఈ కొండల్లో రాళ్ళు అయినా, చెట్లు అయినా, ఆ సరస్సుల్లో జలచరాలమైపోయినా బావుణ్ను. మనుషులమై ఈ ప్రేమలు పెంచుకుని కన్నవాళ్ళని కష్టాల పాలు చేస్తున్నాం" తల కింద చెయ్యి పెట్టుకుని వెనక్కి వాలి పడుకుంటూ అన్నాడు నందన. శిరోమణి అన్నం కలిపి ఒక గిన్నెలో తనకు పెట్టి అతనికి నోటికి అందిస్తుంటే తనకు సిగ్గు అనిపించి తలొంచుకున్నాడు.

"ఇవన్నీ సృష్టి కర్తేక జరగాల్సిన పన్లు. అద్వాన్నుగా అయిపోతున్నాయి. ఏమీ అనుకోకేం..." అన్నాడు తన వంక చూసి.

"నాకెందుకూ మధ్య" అంటే,

"మా గురించి మనస్సులో ఏముందో పైకి మాత్రం మామూలుగా వున్నావు. నీవు మంచివాడివి పద్మం. మా పాలిట దేముడివి" అలాంటి మాటలు నందన నోటెంట వింటుంటే గుబులు కలిగేది.

కొండ దిగేముందు భీముడి కొలను శిఖరాన నిల్చుని ఓ క్షణం చుట్టూ చూసేది ఆమె. ఆ పరిసర శీతారాముడు పేట, నెలివాడ, సారిపల్లి, ఇటు సతి వాడ... కుమిలి గ్రామాలు సాయం మంచుతెరల్లో మసక మసకగా కన్పించే దృశ్యాలు చూచి కాబోలు నిండుగా గాలి పీల్చుకుంటూ ధైర్యంగా తమని అనుసరించేది.

ఒక రోజు ఏమైందో కాని రాజవీధిలో జనం పోగైన అలజడికి ఆఫీసులోంచి చూసేడు. ఐదు దాటింది. ఆఫీసులో ఒకరో ఇద్దరో మినహా అంతా వెళ్ళిపోయారు.

"బాబూ. నందన గారింట్లో గొడవ జరుగు తోంది" అన్న ప్యూను మాట విని వడివడిగా ఆ ప్రదేశానికెళ్ళేక కొత్త కోవెల ముంగిలి లోంచి జనం. హైస్కూలు మాస్టర్లు, పోస్టలు ఆఫీసర్లు, కోవెల పరి వారం... స్థానాచారి, పరీక్షాగమ పురోహితులు...

ఆ జనం మధ్య

తలకు కట్టుతో నందన. అతని ముఖంలో క్రూరత్వం తాండవిస్తోంది.

"ఎంత పరువుతక్కువ పనైతే మాత్రం, తమ్ముడి తల పగలకొడతావా?" ఏడ్పు..నందన తల్లి, ఆ ప్రక్కనే తలొంచుకుని నిల్చున్న అతని అన్న...మరొక ప్రక్క శిరోమణి, ఆమె తల్లిదండ్రులు.

"ఇంతకీ నీ వుద్దేశ్యం చెప్పు బాబూ.." రామానుజం గారు.

అప్పటికి ఒక నిర్ణయానికొచ్చినట్లు లేచి.. వెంటనే వెళ్ళి శిరోమణి చెయ్యి పట్టుకున్నాడు. పట్టుకుని ముందుకొచ్చి... "ఈరోజు నుంచీ మేమిద్దరం ఒకటి. ఎవరి సహకారం అక్కర్లేదు" అని వడివడిగా కొత్త కోవెలలోకి నడిపించుకెళ్ళేడు.

చాలాసేపటికి ఎటువాళ్ళటు వెళ్ళిపోయాక తను వెళ్ళి ఎంత బతిమాలినా ప్రయోజనం లేకపోయింది. పూజారి ఇంటి వాటాలో దిగి జీవితం ప్రారంభించేక మాట్లాడ్డం వరేసరి. ఏ విధమైన సహాయం, ఆఖరికి కాఫీ కూడా తీసుకునేవాడు కాదు. స్వయంప్రయత్నంలో ఉద్యోగం దొరకలేదు. కొన్నాళ్ళకు చేనుకాపలా ఒప్పుకుని ఆ వూళ్ళో అందరి మధ్యా నిజమైన జీవితం ప్రారంభించేడు.

తనకు పెళ్ళి సంబంధం ఖాయపర్చడం... ఆ తర్వాత వైజాగ్ ట్రాన్స్‌ఫర్ కావడం జరిగింది. తనతో రమ్మని ఎంత చెప్పినా వినలేదు. "బతికుంటే జీవితంలో నీ సహాయమే పొందుతాను పద్మం. ఇప్పటికి ఇలా బతకనీ" చివరిసారిగా నందన తనతో అన్న మాటలు అవి.

• • •

'సీతారాముడు పేట' అన్న కండక్టర్ కేకకు తేరుకుని లేచి బస్సు దిగేడు. సువర్ణ అప్పటికే బస్సు దిగి చుట్టూ చూస్తోంది. రోడ్డు ప్రక్క అదే మైలురాయి. శిథిలమైన మిల్లు. బీడువారిన ఆ పరిసరాలు. వృద్ధాప్యంతో వంగిపోయినట్లు మోడువారిన మామిడి తోట.

అక్కడికి దూరాన కన్పిస్తున్న సీతమ్మవారి పురిటి మంచం.

ఆ ప్రదేశాలు చూస్తూ తన ముఖంలోకి వింతగా చూస్తోంది సువర్ణ.


"ఇక్కడే ఏదో చెపుతావన్నారు. చెప్పండి డాడీ" అంది ఆలసటతో. సమీపంలో భీముడుకొలను, కోదండ రాముడి ఆలయాన్ని చూస్తుంటే మనస్సు విలవిల్లా

# నా లోపలి సముద్రంలో

కొన్నేపు కిటికీ ఊచ మీద ఆగిన నెలవంక
ఉదయమే ఐదు గంటలకు
సముద్రం తలను నిమురుతున్న పడవ!
ఆ నెలవంక నా గది కిటికీ ఊచలను
ఎలాగూ దాటిపోతుంది

జీవితమే అరుణ బింబమై మొలిచే అంచుకి
ఆ పడవ పయనిస్తూనే వుంటుంది ఆరాటంగా
ఈలోగా నువ్వూ-నేను-మనమంతా
అన్నివైపులా ఆవరించిన లోకమంతా
ఇంత దుర్మార్గం—దౌర్జన్యం
అసూయా ద్వేషాల కెరటాల మధ్య
పరస్పరం అసహ్యించుకుంటూనే
కేరింతలు కొడుతున్నామా లేదా ఆనందంగా?

తలకు మించిన వస్తుదాహం
అవసరాలను పెంచుతున్న ప్రకటనల ప్రపంచం
ఎంతసేపటికీ చుట్టూ చెలరేగే



చిన్న చిన్న సమస్యలకే
క్షణికమైన ఆవేశాల ఆవేగాలకే
తల్లడిల్లి రోజూ తప్పిపోడం లేదా మనమంతా?

"నా ఒక్కడి కోసమే ఈ బతుకంతా
నా పెళ్ళాం పిల్లలకే ఈ సంపదంతా
నా అనుయాయులకే ఈ దేశమంతా"
అంటూ చరమస్థాయికి చేరుకుంటున్న
ఈ నేలబారు బతుకుల కోసమేనా
లెక్కలేనన్ని ప్రాణాల్ని పూచిక పుల్లల్లా విసిరేసి
అమరులైనవారు మిగిల్చిపోయిన వారసత్వం?

మీ సంగతి నాకు తెలియదుకాని
నా లోపలి సముద్రంలోకి నేను మరింతగా
పయనిస్తుంటే
ఆ అసూయాద్వేషాలూ— స్వార్థం చుట్టూ కోరికలు
నాలో మారుమూల ముసుగేసుకొని
ఎదురుదెబ్బ తీయాలని నిలుచుంటాయి ప్రతిక్షణం!

—నిఖిలేశ్వర్

డింది. శిథిలమైన గోడలు, విరిగిపోయిన ధ్వజస్తంభం.

"ఈ ప్రదేశాలు చూస్తుంటే ఏమనిపిస్తోందమ్మా" అన్నాడు చుట్టూ చూస్తూ.

"కొద్దిగా భయం అన్పిస్తోంది డాడీ" అంది నవ్వడానికి ప్రయత్నిస్తూ.

పిచ్చితల్లి—

"ఒక పని చేయగలవా సువర్ణా. నా మాటమీద గౌరవం వుంటే ఆ కనపడే పల్లెటూరులో ప్రాక్టీసు పెట్టి... ఈ పేద ప్రజలకు వైద్యం చేయగలవా?" అన్నాడు శీతారాముడు పేట చూస్తూ.

"డాడీ..." అంది నమ్మలేనట్లు.

"ఔనమ్మా. నీ తండ్రి వైద్యం లేక మరణించాడు.

నీ తల్లి... నీ తల్లీ అలాగే..."

"డాడీ... చెప్పండి డాడీ... ఎవరు...ఎవరు..." సమీపానికొచ్చి అంది. రెచ్చిపోయిన స్వరం. ఆందోళన గూడుకట్టిన కనులు.

"చెప్పాలనే అమ్మా... చెప్తాను..."

* * *

"నాకు పెళ్ళయింది. వైజాగ్‌లో కాపురం పెట్టాం. ఒకరోజు శిరోమణి... నీ తల్లి... నేను పనిచేసే ఆఫీసుకొచ్చి, వందన... నీ తండ్రిని శనగచేలో ఎలుగు బంటి కొట్టిందనీ, సరైన వైద్యం అందక మరణించాడని చెప్పింది. నా బాధ ఎలా చెప్పగలనమ్మా! ఆ తర్వాత ఒక్క పదిరోజులు నీ సంరక్షణ చూస్తే, ఆమెకు రావలసిన ఆస్తి తెచ్చుకుని వైజాగ్‌లోనే నా అండలో నిన్ను సంరక్షించుకుంటానంది. కింగ్ జార్జి ఆసుపత్రిలో నాకు తెలిసిన నర్సుకు నీ బాధ్యత అప్పగించాను.

ఆ తర్వాత శీతారాముడు పేట వెళ్ళి తనకు రావల్సిన వాటా ఇమ్మందిట. వాళ్ళు మరో పెళ్ళి చేస్తామనీ, తమతోనే వుండిపొమ్మనగానే ప్లీడరుగారితో సంప్రతించి కోర్టుకి ఎక్కే ఏర్పాటు చేసుకున్నదట. ఆ రాత్రి శిరోమణికి విషం ఇచ్చారని, మెలికలు తిరిగి కొట్టుకుని చనిపోయిందని... ఆ తర్వాత నెలరోజులకి నేను వెళ్ళి ఆచూకీ తీస్తే తెలిసింది. ఈ పరిసరాల్లో నీ తండ్రి ఆత్మతో ఐక్యమైపోయింది శిరోమణి.

గుంటూరులో వున్న మా మేనత్త రావడం... ఆస్తి నా పేర వ్రాయడం, ఊహించని మార్పు. ఆ మార్పు నా జీవితాన్ని ఉన్నత స్థాయికి చేర్చింది. నీవు రావడం, నాకు అదృష్టం కలిసొచ్చింది. అందుకే నిన్ను మెడిసిన్ చదివించాను. వైజాగ్‌లో నీ ప్రక్కనే నీతో సంచరిస్తూ ఒకప్పుడు అనుమానాలకు గురై, ఇప్పుడు నీకు తాత్కాలికంగా తమ్ముడు అయిన శివనాగరాజు నా పెద్దబ్బాయి. 'లా' కాలేజిలో చేర్పించే రోజు ఈ విషయం చెప్పి నీ బాధ్యత అప్పగించాను. నేను వుండేది గుంటూరులోనే గాని జోధ్‌పూర్‌లో కాదమ్మా. ఈ విషయాలు ముందే చెప్పి వుంటే, మెడిసిన్ చదవగలవా? నా ఆశయం తీర్చగలవా... చెప్పు తల్లీ..."

విశాలమైన నీలాచలం శిఖరం మీద... భీముడు కొలను గట్టుమీద నిల్చుని తదేకంగా శీతారాముడు పేటని చూస్తున్న సువర్ణ మనస్సులో ఏ సమాధానం వున్నదీ అనూహ్యం. ఆ సమయంలో మాత్రం సాక్షాత్తూ శిరోమణి వచ్చి అక్కడ నిల్చున్నట్లుంది. చల్లగా... రివ్వు రివ్వున వీస్తున్న గాలి ఆమె ముంగురులను సవరిస్తోంది. కాదు,.. ఆ పరిసరాల్లో సంచరిస్తున్న రెండు ఆత్మల అదృశ్య హస్తాలు ఆమె తలను ఆప్యాయతతో నిమురుతున్నాయి.

అంకితం—

చరిత్ర పుటల జాబితాల్లో... స్త్రీ శ్వాసల పుటల పరంపరలెన్నో...మంచిగా చెడ్డగా... నిజాన్ని గ్రహించ లేని సమాజం మాటల ఈటెలు చీల్చిన ఆడదాని ఆర్తనాదాల హృదయాలెన్నో... మంచిని ప్రేమించి... నిజాయితీని హర్షించిన ఆనందం మిగుల్చుకోలేక... ఇరుగు పొరుగు కర్కశ వాక్కుల కొలిమిలో నిర్దాక్షిణ్యంగా తను సహగమనం చేసిన...ఏమీ కాలేక... ఈ స్మృతులను వీడలేని సత్యవతికి ఒక రజితాక్షువు—

—రచయిత